క్లుప్తంగా

ఉపాధిహామీ పనుల పరిశీలన

ముదిగొండ: మండలంలోని అమ్మపేట, వల్లాపురం, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులు, వననర్సరీలు, పశు షెడ్లను ఏపీడీ శ్రీదేవి గురువారం పరిశీలించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న భూమి అభివృద్ధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఓ రంగనాయకమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

చింతకాని: చింతకాని బీసీ కాలనీలో గురువారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ డీఈ నంబూరి రామారావు తెలిపారు. వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ తిలక్, ఏఈ చావా శ్రీదర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరులో లబ్ధిదారురాలు గుర్రం స్వరాజ్యానికి గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు వైద్యఖర్చుల నిమిత్తం డిప్యూటీసీఎం భట్టి సిఫార్సుతో మంజూరైన రూ.45,550 చెక్కును అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగయ్య, అప్పారావు, ముత్తయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

వైరా: వైరాలో ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ.. గురువారం వైరా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎండర్స్ చేసిన లెటర్స్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు అందజేశారు. వైరాలో ఏళ్ల తరబడి ఈద్గా లేకపోవడంతో పండుగ వేళ ప్రత్యేక నమాజ్‌లు ఆచరించే ముస్లింలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిలో వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్.రసూల్, సభ్యులు షేక్.సాందు సాహెబ్, సయ్యద్ అన్వర్, షేక్.మీరా, రహమాన్, గౌసుద్దీన్, హతావుల్లా, సాదిక్ తదితరులున్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్‌పై శిక్షణ

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ప్లేస్‌మెంట్ డ్రైవ్‌పై ఒక్క రోజు శిక్షణ ప్రారంభించారు. దీనిలో భాగంగా బాలికలకు జామ్, ఇంటర్వ్యూ, స్కిల్స్, రెస్యూమ్ రాయడం వంటి విషయాలపై శిక్షణ ఇచ్చారు. గురువారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు శిక్షణ జరుగుతుందని అనంతరం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ కేపీ ఐశ్వర్య, సీజీసీ కోఆర్డినేటర్ శిరీష, రజిని, శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న బాలికలకు ఆర్‌జేసీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రజిత, వైస్ ప్రిన్సిపాల్ నవ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి

తల్లాడ: మండలంలోని గోపాలపేట, కుర్నవల్లి, మల్లవరం గ్రామాల్లో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సీపీఎం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం పూర్తై ఏడాది దాటిన నేటి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించని ఫలితంగా గ్రామాల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, మోహన్‌రావు, బిక్షం, దర్గయ్య, రామిరెడ్డి, జనార్దన్, కృష్ణయ్య, కృష్ణయ్య, లత, సత్యనారాయణ, రమేష్, నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రజకులకు అధిక నిధులు కేటాయించాలి

కొణిజర్ల: రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని రజక వృత్తి దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం కొణిజర్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది రజక యువతీ యువకులు ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని, రజకుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి రజక యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రజకులకు సీట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో రంగులు స్ప్రేయింగ్ చేసే గన్స్ కొనుగోలు చేస్తున్న చిన్నారులు



విక్రయానికి సిద్ధంగా రంగులు

హోలీ సందడి..

- రంగుల పండుగకు సిద్ధం
- కొనుగోళ్లతో మార్కెట్ రద్దీ
- వాటర్‌గన్స్, రంగులు కొంటున్న చిన్నారులు

సత్తుపల్లిటౌన్: హోలీ అంటే చాలు పిల్లలు, పెద్దలు ఆనందంతో ఎగిరి గంతేస్తారు. రంగులతో ఆడుకోవడం అంటే అందరికీ సరదానే. రంగులను ఒకరికి ఒకరు పూసుకోవడం.. నీళ్ల చల్లుకుంటూ.. కోడిగుడ్లు తలపై రుద్దుతూ.. డీజే పాటలకు నృత్యాలు చేస్తూ.. రంగుల పండుగ హోలీని ఎంతో ఇష్టంగా జరుపుకుంటారు. పౌర్ణమి ఘడియలు రావడంతో శుక్రవారం హోలీ వేడుకలు జరుపుకునేందుకు బంజారా సంఘాలతో పాటు రాజస్థానీ మార్వాడీలు సిద్ధమయ్యారు. వీరితో పాటు విద్యార్థులు, యువత, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా హోలీ వేడుకలు జరుపుకుంటున్నారు. దీంతో సత్తుపల్లితో పాటు పట్టణాలు, గ్రామాల్లో ఎక్కడ చూసినా హోలీ సందడి వచ్చేసింది.

ఆకర్షణీయంగా వాటర్ గన్స్..

కేజీఎఫ్, డోరేమాన్, బెన్‌టెన్.. వంటి బొమ్మలతో పిల్లలు ఆకట్టుకునేలా మార్కెట్లో ఆకర్షణీయంగా వివిధ రకాల వాటర్‌గన్స్‌తో పాటు హోలీ టీషర్టులు అందుబాటులో ఉన్నాయి. ఇవి రూ.10 నుంచి రూ.300 వరకు సుమారు 50 రకాల మోడల్స్‌లో వాటర్ గన్స్ విక్రయాలు చేస్తున్నారు. పిల్లలు ఆనందాలను కాదనలేక తల్లిదండ్రులు పలు రకాల రంగులను, వాటర్ గన్స్ కొని ఇస్తున్నారు. సహజ రంగులను హోలీ సంబురాల్లో వాడటం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అయితే పూలు, ఆకులు, పండ్లతో రంగులను తయారు చేసే ఓపిక, తీరిక లేని నేటి ఆధునీక కాలంలో రసాయన రంగులను విరివిగా ఉపయోగిస్తున్నారు. శ్రీకృష్ణుని ఆలయాలను ఈ వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- చర్మవ్యాధులు, మొటిమలు ఉన్న వారు రంగులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది.
- కళ్లల్లో రంగులు పడకుండా కళ్లజోళ్లు ధరించాలి.
- హోలీ ఆడిన వెంటనే చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- పొడవు చేతుల దుస్తులను ధరించటం మంచిది.
- రంగులు నోట్లోకి వెళ్తే విరోచనాలు, వాంతులు అవుతాయి. వీటిలో రసయనాలు ఉంటాయి. అంతేకాక చర్మం, కళ్లు, శ్వాసకు ప్రమాదకరంగా మారుతుంది.
- రసాయనాలు కలిసి రంగులు ఉపయోగించటం వల్ల కళ్లు, చర్మం పైన ఎక్కువ ప్రభావం చూపుతుంది.
- పొడి రంగులతో కూడిన గాలిని పీల్చడం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడతాయి.

జాగ్రత్తలు పాటిస్తూ..



తగు జాగ్రత్తలు పాటిస్తూ హోలీ వేడుకలు జరుపుకోవడం మంచిది. రంగులు కళ్లలో పడినప్పుడు కళ్లు ఎర్రగా మారడం, మంటగా ఉండడం, దురద పెట్టడం వంటివి కలుగుతాయి. చల్లని నీటితో కళ్లను బాగా కడుక్కోవాలి. మెత్తని దుస్తులతో తుడుచుకొని వైద్యులను సంప్రదించాలి.

– డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ వైద్యుడు, సత్తుపల్లి

సంప్రదాయంగా..



తెల్లవారుజాము నుంచే హోలీ సంబురాలు నిర్వహిస్తాం. సంప్రదాయంగా నృత్యాలు చేస్తూ.. ఆనందంగా రంగులు కొంటూ హోలీ వేడుకలు నిర్వహిస్తాం. ప్రతి ఏటా హోలీ వేడుకలను మహిళలందరం కలిసి జరుపుకుంటాం.

– హెచ్.నాగమల్లిక, సత్తుపల్లి

భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్‌లో..



హోలీ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మధిర: మధిరలోని భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్‌లో గురువారం హోలీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కతి సాంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, స్రవంతి, ప్రశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న హేమంతరావు

చింతకాని: ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటాకు రూ.25 వేల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ప్రొద్దుటూరులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోదీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు తీసుకొవచ్చిన నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాడతామన్నారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించి స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుల భూ సమస్యలు పరిష్కరించలేదని, రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. వైరాలో ఈ నెల 20న నిర్వహించే జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకోగా.. అధ్యక్షుడిగా దొబ్బల వెంగళరావు, ప్రధాన కార్యదర్శిగా పదిమెల వెంకటనర్సయ్య లతో పాటు మరో 21మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఉపాధ్యక్షులు ఏపూరి రవీంద్ర బాబు, కోశాధికారి కూచిపూడి రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పగిడిపల్లి ఏసు, తాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు చేయాలి..

వైరారూరల్: ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్నను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని తాటిపూడి గ్రామంలో గురువారం నిర్వహించిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న వైరాలోని కమ్మ కల్యాణ మండపంలో నిర్వహించే రైతు సంఘం జిల్లా మహాసభలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో కృష్ణ, రామకృష్ణ, ముత్తయ్య, రవి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం

వేంసూరు: మండలంలోని కందుకూరులో కొలువుదీరియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకల సందర్భంగా గొర్ల సత్యనారాయణరెడ్డి(బుల్లిబాబు) జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దులు బండలాగుడు పోటీలను గురువారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ ప్రారంభించగా.. గెలుపొందిన విజేతలకు టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు బహుమతులు అందించారు. మొదటి బహుమతి ఆర్‌కే బుల్స్ సాంధించాయి. ఈ కార్యక్రమంలో వెంకటప్పరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సంజీవరెడ్డి, చెన్నారెడ్డి, సాంబ శివరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంటి, రాధ కృష్ణ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న మట్టా దయానంద్

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష సామగ్రి అందించిన లయన్స్ సభ్యులు

కల్లూరురూరల్: మండలంలోని చిన్నకోరుకొండిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. అదే విధంగా వివిధ తరగతులు చదువుతున్న విద్యార్థులకు రూ.10వేల విలువైన ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం, రిటైర్డ్ ఎస్సై కె.రామారావు, ఉపాధ్యాయులు రామారావు, రామనాధం, నాగేశ్వరరావు, కృష్ణారావు, నాగమణి, శారద పాల్గొన్నారు.

పమ్మి జెడ్పీఉన్నత పాఠశాలలో..

ముదిగొండ: మండలంలోని పమ్మి జెడ్పీఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిటైర్డ్ హెచ్‌ఎం పరిశ పుల్లయ్య పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హరిప్రసాద్, సీఆర్పీ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలుగురు జేఎల్‌లు విధుల్లో చేరిక

ముదిగొండ: ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎంపికైన నలుగురు జేఎల్‌లు గురువారం విధుల్లో చేరినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. కెమిస్ట్రీ, ఇంగ్లీష్, లెక్కలు, జువాలజీ సబ్జెక్టుల జేఎల్‌లు షేక్ అక్రమ్, టి.ఉష, లక్ష్మణ్‌బాబు, రామారావులు విధుల్లో చేరారు.

ఆత్మ కమిటీ డైరెక్టర్ మృతి

మధిర: మధిరకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆదిమూలం శ్రీనివాస్(48) గురువారం మృతి చెందారు. ఆయనకు గుండెపోటు వచ్చినట్లు తెలుస్తుండగా హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో మృతి చెందినట్లు సమాచారం అందింది. శ్రీనివాస్ మృతిపై పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

సత్తుపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి.. మాజీ సీఎం కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం సత్తుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పరిపాలన చేతకాక అహంకారంతో అసభ్యంగా మాట్లాడటాన్ని తెలంగాణ సభ్య సమాజం తీవ్రంగా పరిణిస్తుందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, సీఎంకు తగిన శాస్తి జరుగుతుందని తెలిపారు.

టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న టీబీ నోడల్ అధికారి పెద్ద పుల్లయ్య

తల్లాడ: మండలంలోని పలు గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని టీబీ నోడల్ అధికారి కె.పెద్ద పుల్లయ్య అన్నారు. గురువారం లక్ష్మీపురం గ్రామంలో టీబీ వ్యాధిపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. టీబీ రహిత సమాజానికై కృషి చేసేందుకు పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వై.సురేష్, సంజయ్‌కుమార్, ఎఎన్‌ఎం సుజాత, కార్యదర్శి రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్త సరిత పాల్గొన్నారు.

యోగాతో గర్భిణులకు మేలు

పెనుబల్లి: యోగా, మెడిటేషన్‌లతో గర్భిణులకు ఎంతో మేలు జరుగుతుందని యోగా థెరిపిస్ట్ రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని లంకాసాగర్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ శిబిరంలో గర్భిణులకు ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ నడుపుతున్న యోగా థెరిపిస్ట్ చింతకింద రామకృష్ణ యోగాపై అవగాహన కల్పించారు. యోగా చేయడం వలన సుఖప్రసవం జరిగే అవకాశం ఉందని, అలాగే పిల్లలు ఆరోగ్యంగా పుడతారన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

వైరా: తొలి తెలుగు కవయిత్రి కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలను వైరాలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మొల్లమాంబ రచనలు గురించి స్మరించుకుంటూ కుమ్మరులు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేయాలని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సంగెపు కృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఇనగంటి ప్రసాద్, విలాసాగరం నరేష్, దరిపల్లి మధు, గుడిమెట్ల రవి, బాడిశ రవి, చరణ్, కరీమ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి కల్యాణం



మాంగల్యాన్ని చూపిస్తున్న అర్చకుడు

కారేపల్లి: కారేపల్లిలోని సుప్రసిద్ధ శ్రీవేంకటేశ్వరస్వామి (సంతగుడి) దేవస్థానంలో శ్రీలక్ష్మి పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నల్లమోతు శేషయ్య పర్యవేక్షణలో.. స్వామి కల్యాణ క్రతువును అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు వాసుదేవ శర్మ, వేవేంద్ర ధోని శర్మ, బొల్లోజు సతీష్ చార్యులు ఆధ్వర్యంలో కల్యాణ మండపంలో సురేందర్ మనియార్-వందన, నాగేశ్వరరావు-రేవతి, శ్రీనివాసరావు-అనురాధ, తంగిళ్లపల్లి సుధాకర్-కరుణ దంపతులు పీటలపై కూర్చొనగా.. స్వామి కల్యాణ వేడుకలను అర్చకుల మంత్రోచ్చరణల నడుమ నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను కారేపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ నల్లమోతు శేషయ్య, ఆలయ సిబ్బంది మూడ్ మోహన్ చౌహాన్, రాందాస్, పగడాల మోహన్‌కృష్ణ, జవ్వాజి రంగయ్య, గ్రామ పెద్దలు నరసింహారావు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, మంజుల, గౌసుద్దీన్, ఓంప్రకాశ్ బూబ్, వెంకటేశ్వర్లు, రమేష్, రంగనాథ్, సురేష్‌బూబ్, రామారావు, రాజు, నాగయ్య, కోటేశ్వరరావు, రామారావు, రామచంద్రయ్య, రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ డయాలసిస్ యూనిట్ పరిశీలన



విద్యార్థులతో డాక్టర్ సురేష్‌లాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ గోపి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం, భాగ్య హెల్త్ విభాగం ఆధ్వర్యాన బీఎస్సీ లైఫ్‌సైన్స్ విద్యార్థులు ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో కిడ్నీ డయాలసిస్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సురేష్‌లాల్ మాట్లాడారు. ఇష్టమొచ్చిన రీతిలో పెయిన్ కిల్లర్స్ వాడడం, డాక్టర్‌ను సంప్రదించకుండా సొంతంగానే మోతాదుకు మించి మందులను వాడడం, ధూమపానం, మద్యపానం, శారీరక శ్రమ సరిగ్గా చేయకపోవడం, సక్రమమైన ఆహారం నియమాలు పాటించకపోవడం, మరికొందరిలో వంశ పారపర్యంగా కిడ్నీ సమస్యలు రావచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డయాలసిస్ ఇన్‌చార్జ్ వినోద్, కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకులు రవికుమార్, దండు వెంకటేశ్వర్లు, డయాలసిస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందిస్తున్న డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

కల్లూరురూరల్: ఆర్టీసీ 50శాతం రాయితీతో దివ్యాంగులకు అందిస్తున్న బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కోరారు. మండలంలోని పేరువంచలో విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర మోహన్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన బస్‌పాస్‌లను డిపో మేనేజర్ దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అందించే బస్‌పాస్‌లకు అయ్యే ఖర్చును భరిస్తానని ముందుకు వచ్చిన కీసర మోహన్‌రెడ్డిని అభినందించారు. బస్సు పాసుల కోసం సత్తుపల్లికి ఎవరు రావాల్సిన అవసరం లేదని, వారి స్వగ్రామంలోనే ఏర్పాటు చేసిన బస్‌పాస్ మేళాలో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యం రూ.75 లక్షలు



ఈఓ నాగేశ్వరరావు

కల్లూరు: కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీలో మార్చి 15 నాటికి ఇంటిపన్ను నూరు శాతం వసూళ్ల లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం మేజర్ పంచాయతీ కార్యాలయంలో 'సాక్షి'తో మాట్లాడుతూ.. జీపీ పరిధిలో కల్లూరు, శ్రీరామపురం, ఖాన్‌ఖాన్‌పేట, జీడీబీపల్లి హ్యాబిటేసన్లు ఉండగా, 18వేల జనాభా, 13వేల మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇంటి పన్నులకు సంబంధించి రూ.75 లక్షలు వసూళ్లు చేయాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ.60 లక్షలు వసూళ్లు(80 శాతం) అయ్యాయన్నారు. 4,826 గృహాలు, షాపులకు డిమాండ్ నోటీసులు పంపడం జరిగిందని, ప్రజలందరూ జీపీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎటువంటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పనులను చేస్తున్నామని, కల్లూరు జీపీని మున్సిపాలిటీగా మార్చేందుకు కల్లూరు, పుల్లయ్య బంజర, కప్పలబంధం, తూర్పులోకవరం, పడమర లోకవరం, కిష్టయ్యబంజర్, హనుమాతండా, వాచ్యానాయక్ తండా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి తీర్మాణాలు చేసి కలెక్టర్‌కు నివేదించడం జరిగిందన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

కల్లూరు: కల్లూరు మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న మూడో తరగతి విద్యార్థులకు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. 80 మీటర్ల పరుగు పందెం, 30 మీటర్ల పరుగు పందెం, మెడిసెన్ బాల్ 2కేజీ, కేజీలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీల్లో 30 మంది బాలురు, 30 మంది బాలికలు పాల్గొనగా.. గెలుపొందిన విజేతలకు ఎంఈఓ పి.నివేదిత బహుమతులు అందజేశారు. క్రీడాకారులతో పాటు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కల్లూరు పట్టణానికి చెందిన భమిడిపాటి రవికృష్ణశర్మ దంపతులు భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీడీ బీమా, పీఈటీ వీరరాఘవయ్య, రాధాకృష్ణ, అనీల్, తులసి, రమేష్, సత్యనారాయణరెడ్డి, రామారావు, సుధీర్, సుధాకర్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై సమావేశం



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా: ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్‌ల పై 25శాతం రాయితీ, పొందడానికి 10శాతం ప్లాట్లు అమ్ముడుపోయినా మిగిలిన 90శాతం ప్లాట్లు రాయితీతో ఎల్ఆర్ఎస్ పొందడానికి అవసరమైన నియమ నిబంధనలు తెలియజేయడానికి పట్టణ రియల్టర్లతో వైరా మున్సిపల్ కమిషనర్ చింతా వేణు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై సబ్ రిజిస్ట్రార్ కార్తీక్ మాట్లాడుతూ లేఅవుట్‌లలో మిగిలిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ రాయితీలు పొందాలన్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు పాటించాల్సిన నియమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వైరా పట్టణ రియల్టర్లు, రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలను పునరుద్ధరించాలి

మధిర: మధిర రైల్వే స్టేషన్ ఆవరణలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను పునరుద్ధరించాలని కోరుతూ.. రైల్వే కోదండ రామాలయం చైర్మన్, పీడబ్ల్యూఐ మల్లేష్ గుప్తాకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరరావు, కళాకారులు కంచి దయానందభూషణం తదితరులు మాట్లాడుతూ.. సుమారు 7 దశాబ్దాలుగా ఉత్సవాల సందర్భంగా రామాలయంలో నిర్వహించే కార్యక్రమాలు, కరోనా సమయంలో నిలిపివేశారని, మరళ వాటిని తిరిగి ఏర్పాటు చేయాలని కోరారు. కళారంగ అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అనంతరం పీడబ్ల్యూఐని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సముద్రాల లక్ష్మీపతిరావు, బుచ్చిరామయ్య, బాబ్లా, డాక్టర్ సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

కేంద్రం తీరుతో రాజ్యాంగ సంస్థల నిర్వీర్యం

కారేపల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని సీపీఎం రాష్ట్ర నాయకుడు సోమయ్య అన్నారు. గురువారం చీమలపాడులో మండల కార్యదర్శి కె.నరేంద్ర అధ్యక్షతన.. సీపీఎం సీనియర్ నాయకుడు ఎరిపోతు నాగయ్య సంస్మరణ సభ నిర్వహించగా నాగయ్య స్థూపాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం మాటల గారడీతో పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, దుగ్గి కృష్ణ, నాగేశ్వరరావు, నాగయ్య, భద్రయ్య, సీతారాములు, రాంబాయి, పుల్లయ్య, బ్రహ్మయ్య, వీరస్వామి, కిషన్, రణధీర్ పాల్గొన్నారు.

వెంకన్నకు భారత్ విభూషణ్ అవార్డు

చింతకాని: మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ఉద్యమ జానపద గాన గాంధర్వుడు పాగి వెంకన్న భారత విభూషణ్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఈనెల 9న పాగి వెంకన్నకు భారత్ విభూషణ్ అవార్డును అందజేశారు. 25ఏళ్ల నుంచి పల్లె పాటల ప్రస్థానాన్ని సాగిస్తున్న పాగి వెంకన్నను గుర్తించి భారత్ విభూషణ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. భారత్ విభూషణ్ అవార్డు రావటం సంతోషంగా ఉందన్నారు. దీంతో వెంకన్నను పలువురు కళాకారులు, అభిమానులు అభినందించారు.